బండి నొగ మీద కూర్చున్న జలగయ్య, పగ్గాలు బిగపట్టి వలపటెద్దుని అదుగెత్తిముందుపడనియ్యకుండా దాపటెద్దుని వీపు మీదచరిచి హెహెహె... అని అరుస్తూ ఇంటి మొగతాకి మొగం తిప్పి "ఇదిగో... నె ఎల్తున్నా" అంటూ కేక పెట్టాడు.

నీళ్ళగాబు దగ్గర కూర్చొని కొబ్బరిపీచుతో కూరచట్టి తోముతున్న సావిత్రి మొగని కేకవిని అంట్లచేతుల్తోనే ఇవతలికి వచ్చింది.

"మద్దాన్నానికిబోయనానికి వస్తవుగా" అంది.

"ఆఁ...."

"మరి పంతులుగారి సంగతి ఏం చేశావ్?"

"దారిలో బడికెళ్ళి ఆర్ని చూసి మాట్టాడినంకే షావుకారి దగ్గరికి పోతా ఇంతకి అమ్మాయి మీనమ్మ ఏది?"

"కుట్టునేర్వనుబోయింది. సదువయ్యింది. ఇంగ అది వెలిగిస్తాంది" మూతి తిప్పిందిసావిత్రి.

# 'యతోధృష్టిః...'

కాకాని కమల



"కానియ్యి ఇప్పుడయ్యన్ని తేల్చ నీకేగదాబోతన్న" అంటూ జంగయ్య పగ్గాలు ఒదిలి ఎద్దుని చేతి కర్రతో ఛెళ్ళు మనిపించాడు. బండి వేగం అందుకుంది. ఆ వేగానికి అనుగుణంగా ఎద్దుల మెళ్ళో మువ్వలు ఘల్లుఘల్లున శబ్దంచేస్తు న్నాయి.

బండిలో మూడుబస్తాలు ధాన్యం ఒకబస్తా కందులు, ఒకబస్తా మినుములు ఉన్నాయి. వాటిని అమ్మటానికే జంగయ్య పక్కగ్రామం షావుకారి దగ్గరికి వెడుతున్నాడు.షావుకారి పాపయ్యది హోల్‌సేల్ వ్యాపారం. ముందుముందుధరలు పెరుగుతయి అంటున్నారు. అందుకే పంట ఇంకా అమ్మలేదు. మరీ అవసరం వచ్చినప్పుడు ఏదో ఒకటి అరబస్తాలు అమ్ముతున్నాడు జంగయ్య. ఇప్పుడా పొలానికిఎరువులు కొనాలి. అందుకని ధాన్యం అమ్మి ఆడబ్బుతో పాపయ్య పురుగు మందుల దుకాణంలోనే ఎరువులు కొనుక్కొని వద్దామని ఉదయాన్నే పక్కగ్రామం బయలుదేరాడు జంగయ్య.


పొద్దున్నే తిన్నచద్ది తగిన అంబలి కడుపునిండుగా ఉంది. కానిజంగయ్య మనసు మాత్రం కరకరలాడుతోంది ఆ మంట కూతురు మీనమ్మ మీదో లేక పంతులు గారి మీదో జంగయ్యకే తెలియదు.

పంతులుగారు ఈసరికి ఇంట్లనే ఉండచ్చు అనుకుంటూ ఊరి చెరువు కట్టమీదుగా బండినితోలాడు.

చెరువు కట్టపక్కన గంగానమ్మ గుడిముందు బండిదిగి గుడివెనకాల ఉన్నచిన్న పెంకుటింటి పంచలా ఉన్న పాఠశాలకి వచ్చాడు.

ఆ పెంకుల పంచ ముందు నల్లటి బోర్డుమీద తెల్లటి అక్షరాలతో "వయోజనవిద్యా పాఠశాల" అన్న బోర్డు ఉంది.

ఆ పక్కనే మరొక బోర్డు "కుట్టుకేంద్రము" అని ఈరెండు బోర్డులు కాక "అక్షరజ్ఞానం" "అక్షరజ్యోతి", "ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు" లాంటి రకరకాల చార్టులు పంచలో



మోహన్ ప్రియురాలితో —"ఒక్కసారి ముద్దు పెట్టుకుంటాను రమ్య ప్లీజ్!"

"వద్దు మోహన్."

"ఏమిటది రమ్య ప్రతిసారీ ఇలానే చేస్తావ్. ఇప్పుడు కాకపోతే పెళ్లయ్యాక మా ఆవిడ చూస్తే, "ఊరుకుంటుందా!"

రమ్యః ఆ...!

ఆ పంచముందుకు వచ్చాడుజంగయ్య. వసారాలో చాపమీద పంతులుగారు కూర్చొని తల దించుకుని కాగితాలమీద ఏదోరాసుకుంటున్నారు. ఆయన పేరు రామచంద్రయ్యగారు.

ఆయనే గతఏడాదిగా ఆగ్రామంలో వయోజన పాఠశాల నడుపుతున్నారు.ప్రభుత్వ తరపున అక్షరజ్యోతి ప్రోగ్రాం కుట్టుకేంద్రాలు నడుపుతున్నాడు. ఊళ్ళో అందరికీ పంతులు గారంటే గౌరవం.

నిన్న మొన్నటిదాకా జంగయ్యకు కూడా పంతులు గారంటే బోల్డంత గౌరవం భక్తి.

కాని ఇప్పుడు ఆయన గర్భశత్రువులా కనిపిస్తున్నాడు మొఖం గంటుపెట్టుకుని పంచ ముందుకి వచ్చి "దండాలుపంతులుగోరూ" అన్నాడు తలపాగా తీసి చేతుల్లో పట్టుకుని. తలవంచి ఏదో రాసుకుం టున్న రామచంద్రయ్య తలఎత్తి "నువ్వాజంగయ్య ఏమిటి ఇలా వచ్చావ్" అన్నాడు యథాలాపంగా. మాస్టారికి అటు ఇటు ఇంకా నల్గురు ఊరిపెద్దలు కూర్చొని ఉన్నారు. గ్రామ అభివృద్ధి గురించి చర్చలు చేస్తున్నారు. అందరూ కూడా ఒకేసారి తలెత్తి జంగయ్య కేసి చూశారు.

జంగయ్య ఒక్కగానొక్కకూతురు పదిహేనేళ్ళ మీనాక్షి గతఏడాదిగా వయోజనపాఠశాలలో చదువుకుంటుంది. మీనాక్షి చిన్నప్పుడు బడిమొఖం చూసి ఎరగదు.ఇంటి పనులు వ్యవసాయం పనులు చేసేది. కాని గతఏడాదిగా వయోజన పాఠశాలకు వెడుతూంది.

చదవను రాయనునేర్చుకుంది. చిన్న చిన్న పుస్తకాలు చదవగలుగుతుంది.

పాఠశాలలో లైబ్రరీ ఉంది. చదవను రాయను బాగా వచ్చాక వాళ్ళకి పంతులు గారే చిన్న చిన్న తేలికపాటి భాషలో ఉన్నరకరకాల కథల పుస్తకాలు ఇస్తారు. అవి చదివి వాళ్ళు జాగ్రత్తగా తిరిగిఇచ్చేస్తే మళ్ళీఇస్తారు. ఆ లైబ్రరీ వయోజనులకోసం లిటరసిహౌస్ వాళ్ళు ఉచితంగా ఏర్పాటుచేసింది. నిన్న టిదాకా తన ముద్దులకూతురు మీనమ్మ పుస్తకాలు చదువుతూందని పొంగిపొయ్యాడు జంగయ్య.

కాని ఇప్పుడు ఏడుస్తున్నాడు.

"ఏంటిజంగయ్య మాట్లాడవ్. ఏంపనిమీద వచ్చావ్?" అన్నాడు రామచంద్రయ్య రాస్తున్న పని ఆపి.

జంగయ్యకు ముందునోరు రాలేదు.

కాని కడుపు లో మంటరరగులుతూంది. అక్కసు కక్కుతున్నట్టు అన్నాడు.

'తవరేదో సదువు సెప్తామంటే సర్లెమ్మనుకుని చక్కగా పనిపాటసేసుకునే నా కూతుర్ని మీ తానకి పంపించాను. కాని తవరే నా కూతుర్ని సెడగొట్టారు పంతులుగారూ "అన్నాడు కనుగుడ్లు పెద్దవి చేసి చేతులు వేగంగాతిప్పుతూ.

"ఆ మాటతో అదిరిపడ్డాడు రామచంద్రయ్య

"ఆఁ... !ఏంటి జంగయ్యా నువ్వనేది?"

తవరు సదువుసెప్పి నాకూతుర్ని పాడుసేసినారు. తప్పుదారి పట్టించినారు. దానికి తవరు సదువు కుందుకు పుస్తకాలిచ్చినారు గందా?"

"అవును" అన్నాడు ఖంగారుగా కళ్ళజోడు తీసి తిరిగి పెట్టుకుంటూ

జంగయ్య నోరుపెద్దది చేశాడు.

ఆపుస్తకాలు సదివి నా కూతురుసెడిపోయింది.

"వ్వాట్?" అదిరి పడ్డాడు రామచంద్రయ్య అటుఇటు ఊరిపెద్దలున్నారు. ఎదురు దెబ్బ తగిలినట్లయి బాధ ఓర్చుకుంటూ అన్నాడు. "నాకు తెలిసి పస్తకాలు చదివి బాగుపడిన వాళ్ళున్నారు గాని చెడిపోయిన వాళ్ళు లేరు జంగయ్యా.పుస్తకాలు విజ్ఞానజ్యోతుల హృదయకాంతులు"

జంగయ్య మొరటుగా తలవిదిల్చాడు.

అయ్యన్ని నాకుతెలవ్వండి. మీరిచ్చిన పుస్తకాలు సదివే నా కూతురు సెడిపోయింది. ఇంతకుముందు నేనుగాని నా పెండ్లంగాని ఏదన్నా ఒకమాట సెపితే నా కూతురు మీనమ్మ బుద్ధిగా వినేదే. మమ్మల్ని ఎదిరించెడిది కాదు.కాని ఇప్పుడు ఎదురుతిరుగుతూంది. మా మాటకాతరు చెయ్యటం లేదు. దానికికారణం తవరే"

"నేనా? నేనేం చేశాను?" ఖంగారుపడ్డాడు రామచంద్రయ్య చదువురాని మట్టిపిసుక్కునే కూలిరైతు తనని అలా ఎదిరించినిర్లక్ష్యంగా మాట్లాడుతుంటే అదీ ఊరిపెద్దలముందుచెడ్డ అవమానం అనిపించింది.

నేనిచ్చిన పుస్తకాలు చదివి నీ కూతురు చెడిపోవటంఏమిటి? నాకేం అర్థం కావటంలేదు. విషయం ఏమిటి కాస్తవివరంగా చెప్పు" అన్నాడు తమాయించుకుని.

"ఇంకా వివరంగా ఏం కావాలండి తవరిచ్చిన పుస్తకాలు సదివినాకే కదా నా కూతురు సెడిపోయింది.పెద్దవాళ్ళ మాటఎదిరిస్తుంది. ఇదేనా తవరు నేర్పించింది"

రామచంద్రయ్యకి అర్థం అయ్యి అవనట్లుంది.

కూర్చున్న చోట నుంచి లేచి జంగయ్య దగ్గరికి వచ్చాడు.

"అసలు విషయం ఏమిటి జంగయ్య ఇంతకి మీనాక్షి ఏది?" "ఈడనే ఉంది కుట్టునేర్చునువచ్చింది"

"అలాగా" అంటు మాస్టారు గుమ్మం దగ్గరికి వెళ్ళి మీనాక్షి అంటూకేకపెట్టాడు.

రాత్రిళ్ళు వయోజన విద్య పగలు కొట్టు సెంటర్. బాల్వాడి టీచర్ నాగమణి ఒకపక్క పిల్లలకి పాఠాలు చెప్తుంది.

మరొక పక్క గ్రామ సేవిక అన్నపూర్ణగ్రామీణ స్త్రీలకి కుట్టునేర్పుతుంది. జాకెట్టుకత్తిరింపులు, గౌను, పరికిణీలు చొక్కాలు అన్ని కుట్టడం నేర్పుతుంది. జాకెట్టు కత్తిరిస్తున్న మీనాక్షి మాస్టరుగారి పిలుపు విని గబగబ ఇవతలికి వచ్చింది. ఎదురుగా కోపంతో వూగుతున్న తండ్రిని చూడగానే ఆమెకి విషయం అర్థం అయ్యింది.

రామచంద్రయ్యమాస్టరు కేక పెడుతున్నట్లు అన్నాడు.

"మీనాక్షి. ఏమిటి మా నాన్న అంటున్నది. నీకు చదువుచెప్పి నిన్ను నేను పాడుచేశానా. నేను ఇచ్చిన లైబ్రరీ పుస్తకాలు చదివి నువ్వు చెడిపొయ్యావా? నిన్ను చెడగొట్టేలాంటి పుస్తకాలు నేను నీకు ఏం ఇవ్వలేదే. అసలు నేను నీకు చదవమని ఏం పుస్తకాలు ఇచ్చానా? ఏవి ఆ పుస్తకాలు".

"ఇ...ఇంట్లో ఉన్నాయి మాస్టారు" అని మీనాక్షి ఏదో అనబోతుంటే—

"ఇగ్గోనండి పంతులుగారూ. ఆ పుస్తకాలన్ని ఇంట్లోనుండి నే తెచ్చిన" అంట గుడ్డలో మూట కట్టి తెచ్చిన పుస్తకాలు దూకుడుగా చూసి మీదికి గిరాటేశాడు జంగయ్య.

అక్కడే చాపమీద కూర్చొన్న పెద్దలు చెదిరిన ఆ పుస్తకాలు తీశారు...

రంగురంగుల బొమ్మలతో మంచి అట్టతో వున్న ఆ పుస్తకాలు రామాయణంలోని చిన్నకథలు, భారతంలోని చిన్నకథలు, భాగవత కథాసుధ, పురాణకథల్లోని పతివ్రతలా తల్లుల చరిత్ర, వగైరా పుస్తకాలు అవి.

మంచి రంగుల అట్టలతో చక్కని బొమ్మలలో క్యాలికో బైండుతో అందంగా సులభశైలిలో, పెద్దక్షరాలతో చిన్నపిల్లలకి సైతం అర్థం అయ్యేలా రచించిన పురాణకథల పుస్తకరాజాలు అవన్ని.

లిట్రసి హౌస్ వారు, గ్రంథముల వారు వయోజనులకోసం ప్రత్యేకంగా ముద్రించి ఉచితంగా గ్రామ గ్రంథాలయాలకి అందచేసిన పురాణ పుస్తక మాణిక్యాలు.

రామచంద్రయ్య మాస్టారు ఆశ్చర్యపోతూ ఆ పుస్తక రత్నాలకేసి చూశారు.

"అవును జంగయ్యా. ఈ పుస్తకాలే నేను మీనాక్షికి చదవమని ఇచ్చాను. ఇవ్వి చదివి మీనాక్షి చెడిపోయిందా?"

"అవునండి" జంగయ్య గద్దించాడు.

మాస్టారికి నవ్వాలో ఏడవాలో అర్థంకాని పరిస్థితి ఏర్పడింది. చాపమీద కూర్చున్న గ్రామపెద్దలు కూడా జంగయ్య కేసి విస్తుపోతూ చూశారు వింతగా.

జంగయ్యా. అసలు ఈ పుస్తకాల్లో ఏముందో నీకు తెలుసా? చదివి చెడిపోవటానికి ఇది బూతు సాహిత్యం కాదు. క్రైమ్ కథలు అసలేకాదు. ఇవన్నీ మన నిత్యపారాయణ పవిత్రగ్రంథాలు. రామాయణం, భారతం, భాగవతంలోని చిన్న చిన్న కథలు ఈ పుస్తకాల్లో ఉన్నాయి. ఇందులో చెడిపోవటానికి ఏం లేదు."

జంగయ్య ఎద్దులా తల అటు ఇటు వేగంగా ఊపాడు.

"అయ్యన్నీ నాకు తెలవ్వండి. కాని అయ్యన్నీ సదివినంకనే నా బిడ్డ నా మాట మా యావిడ మాట ఇనకుండా అయ్యింది. ఎదిరించి మాట్లాడుతుంది. మొన్న ఊర్నుంచి మా యమ్మ వచ్చింది. భయం భక్తి లేకుండా పెద్దంతరం చిన్నంతరం లేకుండా మీనాక్షి మా యమ్మని గూడా ఎదిరించి మాట్లాడింది. ఆ పుస్తకాలు సదివే అది సెడిపోయిందిరా అని మా యమ్మ గూడా అందండి...

...మీనాక్షి పుట్టినగాన్నుంచి నా సెల్లెలు కొడుకు నాగులు పెండ్లం గానే పెరిగింది అది పెరిగింది. నిన్నమొన్నటిదాకా నీ మొగుడు నాగులు బావ అంటు ముచ్చట్లు చెప్పినా పరాచికాలు ఆడినా సిగ్గులు పడేది. కాదనలేదు. మీ బళ్లో చదివినంక కూడా నాగులుతో పెళ్లంటే ఒప్పుకొంది. మమ్మల్ని ఎదిరించలేదు. కాని... ఇగ్గో... తవరిచ్చిన ఈ పుస్తకాలు సదివినగాన్నుంచి అది ఎదురు తిరుగుతూంది. నాగులు బావని పెళ్లాడనంటూంది. అత్తకొడుకంటె మోజు లేదంటూంది. ఆడు ఎగసాయం సేస్తాడంట. ఆడు ముక్కుకి పోగు ఎట్టుకుంటాడంట. సెవికి పోగు ఎట్టుకొంటాడంట. నీరుకాయి పంచెలు కట్టి మోటుగా ఉంటాడంట. పుగాకు సుట్ట కాలుస్తాడంట. మోటుగా ఉంటాడంట. సదవను రాయను ఆడికి రాదంట. కత్తిరించుకోకుండ జుట్టు ముడిపెడితాడంట. ఇంగ్లీషు మాట్టాడటం, మోటార్‌సైకిలు నడపటం రాదంట. అందుకని సిన్నప్పట్నుంచి తెలిసిన మేనబావ అవుసరం లేదంట. పైగా ఆడ్ని పెండ్లి సేసుకునే కంటె బాయిలో దూకుతుందంట...

...నిన్నగాక మొన్న ఊళ్లోకి దిగి చేపల చెరువులు, రొయ్యల చెరువులు పెట్టిన ఆ పట్నం పోరడు రవీందర్‌ని పెండ్లి సేసుకుంటుందట. ఆడు మా మీనమ్మని ప్రేమించినాడంట. ఇది ఆడ్ని ప్రేమించిందంట. చిన్నప్పట్నుంచి తెల్సిన మేనబావ మీద లేని మనసు నిన్నగాక మొన్న




జైలర్ పాపారావుతో... "ఖైదీ ఎలా పారిపోయాడు?"

"అతని దగ్గర తాళంచెవి ఉందండి"

"అరే నీ దగ్గర్నుంచి కాజేశాడా?"

"లేదండీ! పేకాటల్లో గెలుచుకున్నాడు.

పలకరించిన ఆ రవీందరు మీదికి వచ్చేసింది. నాలుగు ఇంగిలీసుముక్కలు మాట్లాడుతూ, మోటారుసైకిల్‌మీద ఊళ్లో గట్లమ్మట తిరుగుతూ పట్నానికి పల్లెకి మధ్య లారీలు తిప్పే ఆ పట్నం పోరగాడు దానికి మోజయి పోయినాడు. ఏందో ప్రేమఅంట మనసంట...ఏందేంటో సినిమాకతలు కబుర్లు మాట్లాడతంది. ఇగ్గో... ఈ పుస్తకాలు సదివిగాదు అది అట్ల వాగుతూంది. ఈ పుస్తకాలన్నీ సదివినంకనే అది మమ్మల్ని ఎదిరిత్తంది. నాగులు నా సెల్లి కొడుకు. మీనమ్మ పుట్టినగాన్నుంచి అనుకున్న పెండ్లిమాట. ఇప్పుడు ఇట్ట ఎదురుతిరుగుతూంది. బలిమితో ఆడ్నిచ్చి పెండ్లిసేస్తే బాయిలోపడి సస్తందంట. మమ్మల్ని బెదిరిత్తూంది. నోట్ల నాలికలేని పిల్ల. దీనికింత తెగింపు ఏడనుంచి వచ్చిందండి? మీరిచ్చిన పుస్తకాలు సదివినంక కాదూ అది ఇట్ల తైతక్కలాడుతూంది. సదువు పేరుతో మీరే దాన్ని సెడగొట్టారు. దాని బుద్ధిని పాడుసేసినారు."

"భగవంతుడా?" రామచంద్రయ్యగారు తల పట్టుకున్నారు.

"అవును మీనాక్షి. ఇదంతా ఏమిటి? మీ నాన్న చెప్పింది నిజమేనా? తీక్షణంగా మీనాక్షి కేసి చూశారు మాస్టారు.

"........."

"చెప్పు" గద్దించాడు రామచంద్రయ్య.

మీనాక్షి ధైర్యంగా నోరు విప్పింది.

"రామాయణ భారతాలు పెద్దబాలశిక్ష పూర్తి చేస్తే చదవంతా చదివినట్లే అన్నారు కదా మాస్టారు మీరు."

"అవును. అన్నాను."

"రామాయణ భారత కథల్లోని స్త్రీలందరూ మనకి ఆదర్శమూర్తులని కూడా మీరన్నారు కదా మాస్టారు. వాళ్ల అడుగుజాడల్లో నడవాలన్నారు కదా?"

"అవును. అన్నాను. అయితే ఏమిటి?" కళ్లు చిట్లించాడు రామచంద్రయ్య.

"అందులోని స్త్రీలు వాళ్ల మనసుకి నచ్చినట్ల స్వయంవరం ప్రకటించి వివాహం చేసుకున్నారు. ద్రౌపది అర్జునుని స్వయంవరంలోనే కదా వరించింది. సీత స్వయంవరంలోనే రాముడి మెడలో దండ వేసింది. దమయంతి నలుని స్వయంవరంలోనే ఎంచుకుంది. పార్వతి తండ్రిని ఎదిరించి ఘోరతపస్సు చేసి శివుని పెళ్లి చేసుకుంది. రుక్మిణి పెద్దల్ని కాదని కృష్ణుని వరించి చాటుగా రాయబారం పంపి రథంఎక్కి వెళ్లిపోయింది. కుంతి సూర్యుడిమీద మోహం చంపుకోలేక పెళ్లికాకుండానే అతనివల్ల తల్లి అయ్యింది. పద్మావతి స్వయంవరంలో శ్రీనివాసుని వరించింది. శకుంతల దుష్యంతుని ప్రేమించి అతన్నే భర్తగా పొందింది. కులం, మతం, పూజ, తపస్సు అన్నీ పక్కనపెట్టి [illegible]శరుడు మత్స్యగంధిని వరించాడు. సుభద్ర అర్జునున్ని, శశిరేఖ అభిమన్యుని ప్రేమించేకదా పెళ్లి చేసుకున్నారు. వాళ్ళందరూ పెద్దల్ని ఎదిరించలేదా? వాళ్లంతా పతివ్రతాశిరోమణులని, నారీరత్నాలని, నేటి స్త్రీలకి ఆదర్శమూర్తులని కదా మీరు చెప్పారు. నేను అలాగే నా మనసుకి నచ్చిన ఫిషరీస్ ఆఫీసర్ని ప్రేమించాను. అతను నన్ను ప్రేమించాడు. కాబట్టి మేం ఇద్దరం పెళ్లి చేసుకుందాం అనుకుంటున్నాం. నాగులు బావ నాకు వరసైతే కావచ్చు. కాని నాకు బావంటే ఇష్టంలేదు. అందుకే బావని చేసుకోను అంటున్నాను మాస్టారూ.

ఇది తప్పెలా అవుతుంది మాస్టారూ. మీరు చెప్పిన నీతినే నేను అనుసరిస్తున్నాను. మన పురాణ కాలంనాటి నారీరత్నాల అడుగుజాడల్లోనే నేను నడుద్దాం అనుకుంటున్నాను. ఇప్పుడు నేను చిన్నపిల్లని కాను. పైగా నాగులు బావ కంటె ఎక్కువ చదువుకు......

మీనాక్షి గబగబ ఆవేశంగా ఇంకా ఏదో చెప్తూనే ఉంది.

కాని రామచంద్రయ్య మాస్టారికి తల గి[illegible]గిర్రున తిరుగుతున్నట్లు అయ్యింది.

"మీరు ఈ పుస్తకాలిచ్చి నా కూతుర్ని సెడగొట్టారు" అన్న జంగయ్య ఆవేదన అర్థం అయ్యింది. తను ఆ పుస్తకాలిచ్చి చదవమన్న మాట నిజమేకాని మీనాక్షి ఇలా అర్థం చేసుకుంటుందని కలగానైనా ఊహించలేదే?

మంచికి పోతే చెడు ఎదురవ్వటం అంటే ఇదేనేమో.

"యతో ధర్మస్తతో జయః
యతో దృష్టిః తతోమనః
అనుకున్నాడు వేదనగా రామచంద్రయ్య.

★